తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
10 జూలై 2026
పేజీలు : 8



## వైద్య పరిశోధనలకు కేరాఫ్‌గా బీబీనగర్ ఎయిమ్స్

### కేంద్ర మంత్రి జేపీ నడ్డా



**బీబీనగర్, జనంసాక్షి:**
తెలంగాణలోని బీబీనగర్ ఎయిమ్స్ వైద్య సేవలు, వైద్య విద్యతో పాటు పరిశోధన రంగంలోనూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. గురువారం బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించిన ఆయన, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో కలిసి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, అధికారులతో సమావేశం నిర్వహించారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేపీ నడ్డా మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుతం ఎయిమ్స్‌ల సంఖ్య 23కు చేరగా, వాటిలో 18 పూర్తిస్థాయిలో సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు దేశంలో ఒక్క ఎయిమ్స్ మాత్రమే ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం తృతీయ స్థాయి వైద్య సేవలను బలోపేతం చేయడంతో పాటు ప్రాథమిక, ద్వితీయ స్థాయి ఆరోగ్య సేవలను కూడా విస్తరించి సమగ్ర ఆరోగ్య వ్యవస్థను అభివృద్ధి చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1.85 లక్షలకుపైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు సుమారు 150 కోట్ల ప్రజలకు సేవలందిస్తున్నాయని తెలిపారు.2022లో రూ.1,100 కోట్ల వ్యయంతో బీబీనగర్ ఎయిమ్స్‌ను ప్రారంభించగా, కేవలం నాలుగేళ్లలోనే ఇది పూర్తిస్థాయిలో కార్యాచరణలోకి రావడం సంతోషకరమని నడ్డా అన్నారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1,800 మంది రోగులకు ఓపీడీ సేవలు అందుతున్నాయని, ఇప్పటివరకు 1.56 లక్షల మందికి టెలిమెడిసిన్ సేవలు అందించినట్లు వెల్లడించారు.అలాగే 1,156కు పైగా పరిశోధనా పత్రాలు ప్రచురించడం, ఆరు గ్రామాలను దత్తత తీసుకుని 547 మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహించడం ఎయిమ్స్ సామాజిక బాధ్యతకు నిదర్శనమని కొనియాడారు. ఆర్‌హెచ్‌టీసీ (ఖీఉఓఅ), యూహెచ్‌టీసీ (ఐఉఓఅ) కేంద్రాల ద్వారా 66,148 మంది రోగులు వైద్య సేవలు పొందినట్లు తెలిపారు.బీబీనగర్ ఎయిమ్స్ సాధించిన విజయాలు దేశ ఆరోగ్య రంగంలో జరుగుతున్న పరివర్తనకు నిదర్శనమని, నాణ్యమైన తృతీయ స్థాయి వైద్య సేవల ద్వారా "ఆరోగ్యకరమైన భారత్" లక్ష్య సాధనకు ఇది కీలకంగా మారుతుందని జేపీ నడ్డా అన్నారు. త్వరలో బీబీనగర్ ఎయిమ్స్ అన్ని విభాగాల్లో పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, డి.కె. అరుణ, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర ఆరోగ్య శాఖ అదనపు కార్యదర్శి విజయ్ నెహ్రా, ఎయిమ్స్ బీబీనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. అమిత్ అగర్వాల్, అధ్యక్షులు చంద్రశేఖర్ మేష్రామ్, మెడికల్ సూపరింటెండెంట్ డా. మహేశ్వర్ లక్కిరెడ్డి, డీన్ డా. నితిన్ అశోక్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత






- 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు
- భద్రతా విధులపై దిశానిర్దేశం చేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 9 (జనంసాక్షి)**
నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, జగన్నాధపురంలో ఏర్పాటు చేసిన రైతు ఆశీర్వాద సభకు విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమైన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణ, సమన్వయంపై సమగ్ర దిశానిర్దేశం చేశారు.బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు, సిబ్బందికి సభ వేదిక సమీపంలో ప్రత్యేక బ్రీఫింగ్ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సభా ప్రాంగణం మొదలు, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు ఇతర కీలక ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ అధికారులతో సమీక్షించారు.ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లలో భాగంగా సుమారు 1500 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని బందోబస్త్ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేటాయించిన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారు లు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని సీపీ సూచించారు. పోలీసు అధికారులకు విధి నిర్వహణలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం, వీఐపీ భద్రత తదితర అంశాలపై పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ లు సారంగపాణి, తిరుపతి రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 56 లక్షల విలువ చేసే 113 కేజీల గంజాయి పట్టివేత

- నలుగురు నిందితులు అరెస్ట్.. పరారీ మరో ఇద్దరు..: ఇన్స్పెక్టర్ బాలకృష్ణ..

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 9 (జనంసాక్షి)**
విశ్వసనీయ సమాచారం మేరకు టౌన్ ఏసీపీ రమణమూర్తి ఆదేశాల మేరకు బుధవారం రాత్రి సమయంలో ఖమ్మం బైపాస్ రోడ్డులో తిరుమల రోలింగ్ షట్టర్ ఇంజనీరింగ్ వర్క్స్ వద్దఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఈగిల్ టీమ్ సిఐ విజయ్, టూ టౌన్ ఎస్ ఐ,వి. రమేష్, పోలీస్, ఈగిల్ టీమ్ సిబ్బంది సంయుక్తంగా నిఘా పెట్టి, అనుమానస్పదంగా వస్తున్న నిందితుల వాహనాలను అడ్డగించి, తనిఖీలు నిర్వహించి సుమారు 56 లక్షల విలువ చేసే 113 కేజీల గంజాయి అక్రమ రవాణాను పట్టుకున్నట్లు ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. మహారాష్ట్రకు చెందిన నిందితులు ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి జిల్లా నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, వారు అద్దెకు తీసుకున్న రెండు వాహనాల డిక్కీ, డ్యాష్‌బోర్డులలో రహస్యంగా దాచి మహారాష్ట్రకు రవాణా చేస్తున్నారని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రత్యేకంగా అభినందించారు.
పరారీలో ఉన్న మిగిలిన ఇద్దరు నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని పేర్కొన్నారు.



అరెస్ట్ అయిన నిందితులు:
రవి జాదవ్ (28), గోపీనాథ్ సుక్లే (55), సంతోష్ థాయప్ప (40),
మోహన్ భీకాజీ జాదవ్ (36) – అందరూ ఉస్మానాబాద్ జిల్లా, మహారాష్ట్ర నివాసితులని వివరించారు.
పరారీలో ఉన్న నిందితులు : బసు ఏ వాసు (గంజాయి సప్లయర్, అల్లూరి జిల్లా, ఆంధ్రాప్రదేశ్), భావుసాహెబ్ యాదవ్ క్షీరసాగర్ (అద్దె కారు యజమాని).
రికవరీ చేసుకున్న సొత్తు:
113.025 కిలోల గంజాయి (53 బ్రౌన్ టేప్ ప్యాకెట్లు) ? సుమారు విలువ రూ. 56,50,000/-.
2 వాహనాలు:
మారుతి ఎర్టిగా,
టాటా ఆరియా.
4 మొబైల్ ఫోన్లు,
రూ. 850/- నగదు.



## యాదగిరిగుట్ట ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం ముహూర్తం ఖరారు

### ఆలయ ఈవో భవాని శంకర్

**యాదగిరిగుట్ట టెంపుల్ జూలై 9 (జనంసాక్షి)**
యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నూతన పాలకవర్గం ఈనెల 11 వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనుందన్నారు ఆలయ ఈఓ భవాని శంకర్. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన ఆయన 11వ తేదీన ఉదయం 11 గంటల 37 నిమిషాలకు ప్రధానాలయం లోని బంగారు వాకిలి ఎదుట ఛైర్మెన్, వైస్ చైర్మన్, సభ్యులు, కో ఆప్షన్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చెపిస్తామన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్ లో నూతన పాలకవర్గం తొలి సమావేశం జరుగుతుందన్నారు. స్వయం ప్రతిపత్తి హోదాలో ఆలయ మొదటి పాలకవర్గం 11వ తేదీన ప్రమాణ స్వీకారం చేయబోతుందన్నారు.

జనంసాక్షి

# భగ్గుమన్న బార్ అసోసియేషన్..

**లాయర్ భవాని కృష్ణ యాదవ్ పై కేసు ఉపసంహరించుకోవాలని డిమాండ్.**

**రెండు రోజుల పాటు కోర్టు విధుల బహిష్కరణ..**



**దమ్మపేట జూలై 9 (జనంసాక్షి):**
దమ్మపేటలో న్యాయవాదిపై పోలీసులు నమోదు చేసిన కేసును నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆందోళనకు దిగింది.సివిల్ వివాదాల్లో పోలీసులు అతిగా జోక్యం చేసుకుంటూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ గురు,శుక్రవారాల్లో కోర్టు విధులను పూర్తిగా బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది.దమ్మపేట రెవెన్యూ పరిధిలోని 273/1 సర్వే నంబర్‌కు సంబంధించిన సివిల్ వివాదంలో పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకోవడమే కాకుండా,స్థానిక న్యాయవాది గోళ్ల భవాని కృష్ణ యాదవ్‌పై అక్రమంగా కేసు నమోదు చేశారని బార్ అసోసియేషన్ ఆరోపించింది. దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి–కమ్– జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద గురువారం మీడియాతో మాట్లాడిన న్యాయ వాదులు, సివిల్ స్వభావం ఉన్న కేసుల్లో చట్టప్రకారం ముందస్తు నోటీసులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ స్థానిక పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని విమర్శించారు. ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు జరగకపోయినా,కొందరి ఫిర్యాదు ఆధారంగా కనీస విచారణ కూడా చేపట్టకుండా న్యాయవాది గోళ్ల భవాని కృష్ణ యాదవ్‌పై ఉద్దేశపూర్వకంగా కేసు నమోదు చేసి వేధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.న్యాయవాదిపై నమోదు చేసిన కేసును ఛార్జ్‌షీట్ దాఖలు చేయకముందే వెంటనే ఉపసంహరించుకోవాలని పోలీసు శాఖను డిమాండ్ చేశారు.కేసు విచారణను చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. లేనిపక్షంలో దమ్మపేట పోలీసుల తీరుపై హైకోర్టు,సుప్రీంకోర్టులను ఆశ్రయించడంతో పాటు మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.నిరసన కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్,ప్రధాన కార్యదర్శి లక్కినేని నరేంద్రబాబు,ఉపాధ్యక్షుడు ముప్పిడి శ్యామ్ సుధాకర్,ఉడతనేని శ్రీనివాసరావు,మారం సతీష్‌కుమార్, కాలం సంధ్యారాణి,తామ బాల రాజు, నల్లపు ఉదయ్‌కుమార్,గద్దల అప్పారావు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షునిగా కోట సురేష్

**తుర్కపల్లి ,జూలై 9 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన కోట సురేష్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూస శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మాజీ జేఏసీ చైర్మన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కోట సురేష్ కు నియామక పత్రాన్ని అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారునికి 250 ఇంటి స్థలంతో పాటు, 30 వేల రూపాయల పెన్షన్ సౌకర్యంతో, పాటు ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డులను ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క ఉద్యమ కారునికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్ర మం లో ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు సీస మహేశ్వరి ,బండారి శ్రీను, దేవరుప్పల మల్లేష్ ,ధ్యాన బొందయ్య, కరుణాకర్, నవీన్, కొడాలి పరమేష్, రాజు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కల్లూరు జూలై 9(జనం సాక్షి)
వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, అతిసార వ్యాధులు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కల్లూరు వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ తెలిపారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనిపరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఇతర నీరు నిలిచే వస్తువులను వారానికి ఒకసారి శుభ్రం చేయాలని సూచించారు. దోమల నివారణకు దోమతెరలు, మస్కిటో రిపెలెంట్లు ఉపయోగించడం మంచిదని తెలిపారు.తాగునీటిని మరిగించి లేదా శుద్ధి చేసి మాత్రమే వినియోగించాలని, తాజా పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు., బహిరంగ ప్రదేశాల్లో అపరిశుభ్రమైన ఆహారాన్ని తినకుండా ఉండాలని కోరారు.జ్వరం, ఒళు ్లనొప్పులు, తలనొప్పి, వాంతులు, విరేచనాలు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్వహించే సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని, ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యాన్ని పాటించడం ద్వారా డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులను సమర్థవంతంగానివారించవచ్చని డాక్టర్ నవ్య కాంత్ పేర్కొన్నారు.

# స్వచ్ఛ వార్డుగా మార్చడమే లక్ష్యం..

**ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు**

**ఖమ్మం రూరల్, జూలై 9(జనంసాక్షి)**
ప్రజల సహకారంతో ఏదులాపురం మున్సిపాలిటీలోని 28వ వార్డును ఆదర్శ స్వచ్ఛ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు తెలిపారు. గురువారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ...ప్రతి కుటుంబం తమ ఇంటిని ఎలా పరిశు భ్రంగా ఉంచుకుంటుందో, అదే బాధ్యతతో కాలనీలు, వీధులు, పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.వార్డులో ఎక్కడా చెత్తాచెదారం పేరుకుపోకుండా పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇంతటి మంచి కార్యక్రమానికి ప్రజలు కూడా తమ సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మల్టీపర్పస్ వర్కర్స్ పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట: వైద్యాధికారిణి

**వర్షాకాల వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలి**



**గుర్రంపోడు జూలై 09 (జనంసాక్షి)**
కేజీబీవీలో విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భవాని చక్రవర్తి విద్యార్థినులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినులు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. చేతులను తరచూ శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. పోషకాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత వంటి సమస్యలు దూరమ వుతాయని చెప్పారు.గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హ్యూమన్ పాపిలోమా వైరస్ నివారణ టీకా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల్లో దీనిపై అవగాహన కల్పించి అర్హులైన వారికి టీకా వేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాల వంటగది, వండిన ఆహార పదార్థాలు, తరగతి గదుల కిటికీల రక్షణ వలలను పరిశీలించిన వైద్యాధికారి పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ, ఆరోగ్య పర్యవేక్షకురాలు విజయమ్మ, ఆరోగ్య సహాయకురాలు శకుంతల, ఆశా కార్యకర్తలు జయమ్మ, పద్మతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారామ జలాలతో రాజపురంలో రైతుల సంబరం

**○కాలువలోకి చేరిన గోదావరి జలాలకు పూజలు**

**○మంత్రి తుమ్మల నిర్ణయంతో సాగుకు ఊరట: రైతుల హర్షం**





**అన్నపురెడ్డిపల్లి, జూలై 9 (జనంసాక్షి)**
వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న వేళ సీతారామ ప్రాజెక్టు కాలువలో గోదావరి జలాలు చేరడంతో అన్నపురెడ్డిపల్లి మండల రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. బుధవారం ఉదయం సుమారు 9 గంటలకు గోదావరి నీరు మండల పరిధిలోకి ప్రవేశించడంతో రాజపురం గ్రామ రైతులు ఆనందోత్సాహాలతో స్వాగతం పలికారు.కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలకు పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించి రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వరి నాట్లకు నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయడం ఎంతో ఉపశమనం కలిగించిందని రైతులు పేర్కొన్నారు.గత యాసంగి సీజన్‌లోనూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో నీటిని విడుదల చేసి ఉమ్మడి జిల్లా రైతులను ఆదుకున్నారని, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో కూడా రైతుల అవసరాలను గుర్తించి మరోసారి కాలువల్లో నీటిని ప్రవహింపజేయడం అభినందనీయమని రైతు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, మాజీ రైతు సమన్వయ కమిటీ జిల్లా కోఆర్డినేటర్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గణపతిరెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణ, గోపాలకృష్ణరెడ్డి, చినముత్యం, నాగులుమీరా తదితర రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పత్తి విత్తనాల పంపిణీ

నూతనకల్ జూలై 9(జనంసాక్షి)

పత్తి ఉత్పాదకత అభివృద్ధి మిషన్ (ఎంసిపి) కింద పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని తుంగతుర్తి ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఏడిఏ రమేష్ బాబు తో కలిసి రైతులకు పంపిణీ చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పత్తి ఉత్పాదకత అభివృద్ధి మిషన్ ఎంసిపి పథకం కింద గురువారం నూతనకల్ మండలంలోని దిర్శనపల్లి రైతు వేదికలో రైతులకు పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2026?27 నుండి 2030?31 వరకు అమలు చేస్తున్న ఈ ప్రత్యేక పత్తి ఉత్పాదకత అభివృద్ధి మిషన్ (ఎంసిపి) ద్వారా పత్తి దిగుబడిని పెంచడం, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు పత్తితో పాటు కందులు, మినుములు, వేరుశనగ వంటి మెట్ట పంటల సాగుపై దృష్టి సారించాలని వారు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ సమయానుకూలంగా ఎరువుల వినియోగం, పురుగులు మరియు వ్యాధుల నివారణ చర్యలు చేపడితే అధిక దిగుబడితో పాటు మంచి నాణ్యత గల పత్తి ఉత్పత్తి చేసి అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండవుల లింగయ్య, తుంగతుర్తి ఏడిఏ రమేష్ బాబు ఏవో సైదా నాయక్ ఏఈఓ లు జానయ్య, సంధ్య,పావని రైతులు కలంచర్ల మల్లేష్ యాదవ్ ఎర్రబోయిన గణేష్ యాదవ్ సందీప్ శ్రావణ్ వెంకట్ రెడ్డి వేల్పుల చంద్రయ్య యాదవ్ ఉప్పుల శ్రీను మల్లారెడ్డి సతీష్ మున్న గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**జన ఆరోగ్య సమితి సమావేశంలో డిఎంహెచ్వో పెండెం వెంకటరమణ**

నూతనకల్ జూలై 9(జనంసాక్షి)

జన ఆరోగ్య సమితి సమావేశం ప్రైమరీ హెల్త్ సెంటర్ నూతనకల్ లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పెండెం వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్వో డా. జి.చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం అత్యవసర జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతనకల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మరమ్మత్తుల గురించి పంచాయతీరాజ్ కార్యాలయం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మత్తుల కొరకు 20 లక్షలు ఎస్టిమేషన్ వేయడం జరిగింది. ఈ ఎస్టిమేషన్ ఆధారంగా జిల్లా కలెక్టర్ నిధుల నుండి 10 లక్షల రూపాయలు పిహెచ్ సి లో సివిల్ వర్క్స్ రిపేర్ కొరకు మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేసిన పది లక్షల రూపాయలు జాస్ కమిటీ ద్వారా తీర్మానం చేసుకొని మరమ్మత్తులు చేయించాలని జిల్లా కలెక్టర్ తేదీ 8. 7. 2026 నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతనకల్ ను ఆకస్మిక తనిఖీల్లో ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మహేశ్వరం మల్లికార్జున్, ఏ నర్సమ్మ మండల వైద్యాధికారి డా.ఆశ్రిత, సిహెచ్ఓ ఎల్ చరణ్, పంచాయతీ కార్యదర్శి శర్మ, దయామని, మధుమోహన్ రెడ్డి సూపరిండెంట్ జి పద్మ అంగన్వాడీ సూపర్వైజర్ సుష్మ సీనియర్ అసిస్టెంట్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

- ❍పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలి..
- ❍కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీ అరికట్టాలి..
- ❍వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు..

కోదాడ,(జనంసాక్షి)



వామపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల జులై 10 నా విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త బంద్ జయప్రదం చెయ్యాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం లో 27వేల ప్రభుత్వ పాఠశాలలు 4వేల క్లస్టర్ ప్రభుత్వ పాఠశాలలుగా కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనీ, విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను వెంటనే మానుకోవాలనీ, ప్రభుత్వ విద్యకు తగిన బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనీ, అన్ని ఖాళీ ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేకఠిన నియంత్రణ అమలుచేయాలనీ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించాలనీ, పెండింగ్ లో ఉన్న7 వేల కోట్ల విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలనీ, రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, మధ్యాహ్నం భోజన పథకానికి సరిపడా నిధులు కేటాయించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, బ్రేక్ ఫాస్ట్ వంటివి అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోరారు.ప్రజాస్వామ్య, లౌకిక, శాస్త్రీయ విద్యను కాపాడుకోవడానికి, విద్యాహక్కును పరిరక్షించుకోవడానికి ప్రతీ విద్యార్థి జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగస్వామి కావాలనీ, ఈ బంద్‌ను విజయవంతం చేసి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తమ్మనబోయిన నరేష్, ఎం. చందరావుపులి రాఖీ,రవి నాగు ఉమేష్ శ్రీను ఉత్తమ్ నవీన్ వినోద్ నాగరాజు లక్ష్మణ్ మోహన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి: గుజ్జర్లపూడి రాంబాబు

కామేపల్లి, జూలై 9 (జనంసాక్షి):



ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురంలో జూలై 10న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు పిలుపునిచ్చారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ, గత నెల 30న భారీ వర్షాల కారణంగా వాయిదా పడిన సభను ఇప్పుడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పోరికా బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య తదితరులు హాజరవుతారని చెప్పారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తోందని పేర్కొన్న ఆయన, కామేపల్లి మండలంలోని రైతులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. సభ ప్రాంగణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వివిధ అవగాహన స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



## ఓటరు ప్రత్యేక జాబితా సవరణను పరిశీలించిన ఎంఆర్ఓ

**ఎస్ఐఆర్‌ను పారదర్శకంగా నిర్వహించాలి: తహశీల్దార్**

పెద్ద కొడప్గల్ జూలై 09 (జనంసాక్షి):

ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని పెద్ద కొడప్గల్ తహశీల్దార్ రాజశేఖర్ సూచించారు. గురువారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఓటరు ప్రత్యేక జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారి రాములు, సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జానీ పటేల్, యువ నాయకులు అలిమొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల మన్ననలు పొందాలి

సూర్యాపేట(జనంసాక్షి):

వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని సూర్యాపేట మున్సిపల్ వైస్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో నిర్వాహకులు నెల్లుట్ల గణేష్ నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ నేచురల్స్ షాపును ఆమె ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వారి నమ్మకాన్ని పొంది వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. నేటి బిజీ లైఫ్ లో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అన్నారు.అనంతరం నిర్వాహకులు గణేష్ మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకాల డ్రై ఫ్రూట్స్,చెక్కగానుగ నూనెలు లభిస్తాయని తెలిపారు.వినియోగదారుల కొరకు డోర్ డెలివరీ సౌకర్యం కూడా కల్పన్నారు.ఈ కార్యక్రమంలో దయాకర్, సందీప్, ఉదయ్, రాజేందర్, సైదులు, లోకేష్,రవిచంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ తో ఓటర్లకు ఇబ్బందులు : మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

భువనగిరి, జూలై 9 (జనంసాక్షి)

మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియ వల్ల సాధారణ ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగించేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్, ఆబాది బూతుల ఇన్‌చార్జి బర్రె జహంగీర్ విమర్శించారు.మంగళవారం భువనగిరి 94 అసెంబ్లీ నియోజకవర్గంలోని 21, 23, 24వ వార్డులు, 86, 89 బూత్‌ల పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్ అనిల్ నాయక్, ఆర్‌పీలు మంజుల, బొట్టు రాధతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని నింపడంలో సహాయం చేశారు. స్థానిక కౌన్సిలర్ బర్రె పూజిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ, అవసరానికి మించిన ధ్రువపత్రాలు కోరడం, క్లిష్టమైన విధానాలను అమలు చేయడం వల్ల పేదలు, వృద్ధులు, నిరక్షరాస్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి అర్హుడి ఓటు హక్కును పరిరక్షించేలా కేంద్ర ప్రభుత్వం సులభతర విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వయంగా ఇంటింటికీ వెళ్లి ఫారాలు నింపడంలో సహాయం చేస్తున్నారని, ప్రజలు ఆందోళన చెందకుండా తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి మజార్, బండారు రవివర్ధన్, కరకాల సుదర్శన్, బండారు అశోక్ వర్ధన్, బర్రె క్రాంతికుమార్, భూషపాక మల్లేష్, బర్రె మోహన్, కరకాల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



## పట్ట పగలే వెలుగుతున్న వీధిలైట్లు అధికారుల నిర్లక్ష్యమా..

### పంచాయితీ పాలకవర్గం పట్టించకపోవడం

**వలిగొండ, జూలై 9( జనం సాక్షి )**
మండలంలోని ప్రతి వీధి వీధిన పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు. అధికారుల నిర్లక్ష్యమా.. లేక పంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడం తెలియదు కానీ. మండలంలోని నిరంతరం వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయి. పగటివేలలో సహితం వెలుగుతుండడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది గ్రామపంచాయతీకి అదనపు భారం అని తెలిసినప్పటికీ ఆ పాలకవర్గం పట్టించుకోకపోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యుత్ వృధా అరికట్టాల్సిన ట్రాన్స్కో అధికారులు కూడా చూసి చూడనట్లుగా వివరిస్తున్నారని విమర్శలుస్తున్నాయి. ఇప్పటికైనా వీధిలైట్లకు ఆన్ ఆఫ్ స్విచ్లు ఏర్పాటుచేసి పగలు వెలగకుండా చూడాలని కోరుతున్నారు.





## కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షం..

○ ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది..
○ మానే రామకృష్ణ..

**భద్రాచలం జూలై 09 (జనంసాక్షి)**
భద్రాచలం పట్టణంలోని 16వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కాపుల నవీన్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ నాయకుడు మానే రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షంగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి సుభిక్షంగా నిలిచిందని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు మానే రామకృష్ణ పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన తెలంగాణకు స్వర్ణయుగంగా నిలిచిందని ఆయన అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పాలన సాగిస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, గులాబీ జెండా ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో మళ్లీ గులాబీ జెండానే ఎగురుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కాపుల సూరిబాబు, పసుపులేటి రమేష్, దానియేలు ప్రదీప్, కొల్లిపాక శివ, రావూరి రవికిరణ్, మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, ఎండీ ముంతాజ్, నర్సమ్మ, కాపుల సుకన్యతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మలను కలిసిన తాటి

### పెద్దవాగు ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులను ఆదుకోండి

దమ్మపేట జూలై 9(జనం సాక్షి):
దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దవాగు ప్రాజెక్ట్ గండిపడడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయకట్టు రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తాటి వెంకటేశ్వర్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు.పెద్దవాగు ప్రాజెక్ట్ దెబ్బతినడంతో ఆయకట్టు రైతులు వరుసగా మూడు పంట సీజన్లుగా తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్చించి,పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులను అత్యవసరంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా,పెద్దవాగు ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులతో కలిసి త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు,సాగునీటి ఇబ్బందులను నేరుగా వివరించనున్నట్లు తాటి వెంకటేశ్వర్లు తెలిపారు.

## వద్దిరాజుకు నామ శుభాకాంక్షులు



**ఖమ్మం కార్పోరేషన్, జూలై 9 (జనంసాక్షి)**
రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా నియమితులైన ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ తరఫున తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర గొంతుకను సమర్థవంతంగా వినిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. వద్దిరాజు రవిచంద్ర నాయకత్వంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ మరింత సమర్థవంతంగా పనిచేస్తూ తెలంగాణ ప్రయోజనాల సాధనలో ముందుండాలని ఆశీస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

## ఖమ్మంలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

### మహా అన్నదాన కార్యక్రమం

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 9 ( జనం సాక్షి )**
ఖమ్మం కార్పొరేషన్ లోని కాల్వఒడ్డు అన్న క్యాంటిన్ నందు తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ నాయకుడు చెరుకూరి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి దాసరి సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజల కోసం గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతున్న మంత్రి సీతక్క నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలి అని ప్రజలకు మరింత సేవలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ,వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎందనూరి సీతారాములు, పొదిలి హరినాథ్ ,పాలేటి నరసింహారావు, అన్న క్యాంటిన్ నల్లమల రంజిత్ మల్లు రామకృష్ణ ,అడుసుమిల్లి గణేష్ ,పెద్దప్రోలు లక్ష్మయ్య, పోలూరి సైదులు సాయి తదితరులు పాల్గొన్నారు.









## ఖమ్మం నడిబొడ్డున కాల్వ ఆక్రమణలు

### అధికారులు చర్య తీసుకోవాలని సిపిఎం డిమాండ్

ఖమ్మం కార్పొరేషన్, జూలై 9 ( జనంసాక్షి )
ఖమ్మం నడిబొడ్డున జిల్లా కోర్టు కు అతి సమీపంలో వైరా రోడ్ పక్కనే (నాగార్జున పంక్షన్ హల్ సమీపంలో) ప్రధానమైన వరద కాల్వ ను కొద్దిమంది కబ్జాదారుల పూడ్చి వెయ్యి గజాల స్థలాన్ని చదును చేస్తున్నారు, వెంటనే అధికారులు వారి ఆగడాలకు అడ్డుకట్టు వేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కాల్వ కబ్జా పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ 66 అడుగులతో పైన బైపాస్ రోడ్ నుండి ప్రధానమైన వరద కాల్వ వుంది అని, కాల్వ నుంచి 33 అడుగుల బఫర్ జోన్ వుంది అని, కానీ కబ్జాదారులు ఏకంగా కాల్వలోకి మట్టి పోసి వైరా రోడ్ కు అనుకోని వున్న కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని దాదాపు వెయ్యి గజాల స్థలాన్ని చదును చేసారు అని ఆరోపించారు. గతంలో వరదలు వచ్చినప్పుడు ఇదే స్థలంలో వున్న ఐస్ ఫ్యాక్టరీ ను అధికారులు కూల్చారు అని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం ఈ ప్రధానమైన కాల్వను పలువురు ఆక్రమించి అక్రమ బిల్డింగ్ లు కట్టడం ఫలితంగా వరదలు వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో ఉన్న కవిరాజు నగర్ అంతా మునిగిపోయింది అని ఆరోపించారు.తిరిగి ఇక్కడ స్థలంలో కబ్జాదారుల ఆక్రమణలు చేస్తుంటే అధికారులు మౌనంగా ఉండటం ఏమిటి అని ప్రశ్నించారు. తిరిగి వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో కాల్వ ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా కబ్జాదారుల పై కేసులు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ స్థలం ఆక్రమణలపై కమిషనర్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. లేని యెడల అదే స్థలంలో ఆందోళనకు దిగుతామని అని వై విక్రమ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు, జబ్బర్, ౹ాఐ మీరా సాహిబ్, ఎస్ నవీన్ రెడ్డి, పి రమ్య, నాగులు మీరా, ఇమామ్ , కూరపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సర్ ఫామ్ నింపండి నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా జూలై 9 (జనంసాక్షి)**



సర్ పామునింపండి చేయాలని, ని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపునిచ్చారు గురువారం నాడునాగార్జునసాగర్: మాజీ ఎమ్మెల్యే శ్రీ నోముల భగత్ కుమార్ ఈరోజు బాధ్యతగల పౌరుడిగా వ్యవహరించి స్థానిక ఎన్నికల సిబ్బంది అయిన ఃఒూలకు సమాచారం అందజేసి స్వయంగా సర్ ఫామ్ పంపిణీ చేశారు మరియు ప్రజలకు ఫామ్ నింపడానికిగా బిఎల్ఓ కు సమాచారమిచ్చి నట్లు.శ్రీ నోముల భగత్ కుమార్ పేర్కొన్నారు: "నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ౹ాఎఖీ ఫామ్ నింపాలి. ఃఒూలు ఇంటింటికీ వచ్చి ఫామ్ లను పంపిస్తున్నారు ? దయచేసి ఫామ్ నింపి వెంటనే వారికి అందజేయండి. చివరి తేదీ జులై 24 మాత్రమే. ఈ గడువు లో ఫామ్ నింపకపోతే మీ పేరు ఓటర్ల జాబితాలో నుండి తొలగించబడే ప్రమాదం ఉంది. అందుకే మీ ఓటు హక్కును రక్షించుకోడానికి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలి. "అతనిపై పరిచయంలేకపోతే లేదా ఃఒూలు అందుబాటులో లేకపోతే భయపడకవసరం లేదని కూడా ఆయన చెప్పారు. "తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించారు. వారి ద్వారా ఫామ్ పొందవచ్చు, ఎలా నింపాలో వివరాలు తెలుసుకోవచ్చు. పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి సహాయం చేస్తారు," అని నోముల భగత్ కుమార్ అన్నారు.

# కన్నపేగుపై కనికరం లేని తల్లి తండ్రులు

## హుజూర్ నగర్ లో దారుణమైన ఘటన



**హుజూర్ నగర్, జూలై 9 (జనంసాక్షి):**
కన్నపేగును మరచి చిన్నారులను నిత్యం వేధిస్తూ కొట్టడంతో పాటు కాల్చి వాతలు పెట్టిన ఘటన హుజూర్ నగర్ పట్టణంలో చోటుచేసుకుందని పట్టణ ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం నకిరేకంటి రవి సుమారు 24 సంవత్సరాలు క్రితం శైలజ అనే ఆమెతో పెళ్లి జరిగింది. వారిద్దరికీ ఇద్దరు కుమారులు కలిగారు. ఆ తర్వాత సుమారు పది సంవత్సరాల క్రితం ఇద్దరు విడిపోయి జీవిస్తున్నారు. ఆ తరువాత అతని భార్య శైలజకి వేరే వ్యక్తితో పెళ్లి జరిగింది. రవి కూడా ఇందు అలియాస్ అఖిల ఆమెను సుమారు నాలుగు సంవత్సరాల క్రితం రెండో పెళ్లి చేసుకున్నాడు. అప్పటికే ఆమెకు దేశబోయిన కిరణ్ అతనితో మొదటి వివాహం జరిగి వారిద్దరికీ ధనుష్ అనే ఐదు సంవత్సరాల బాబు ఉన్నాడు. రవితో పెళ్లి అయిన తర్వాత వారిద్దరికీ ఒక బాబు కలిగినాడు. అతని పేరు హేమంత్, వయసు రెండు సంవత్సరాలు. ప్రస్తుతం రవి ఇందు కలిసి హేమంత్, ధనుష్ ఇద్దరు పిల్లలతోటి ఎన్ఎస్పి క్యాంపు నందు నివాసం ఉంటున్నారు. రవి వృతి రీత్యా లారీ డ్రైవరు, ఇందు కూలీ పని చేస్తుంది. వీరిద్దరూ కూడా వారి విలాసాలకు, స్వేచ్ఛకు పిల్లలు అడ్డుగా ఉన్నారు





అనే ఉద్దేశ్యంతో వాళ్ళ పిల్లలను చిత్రహింసలకు గురిచేసి పిల్లల శరీరాలపై కాలిన గాయాలు చేసి విపరీతంగా కొట్టారు. ఈ విషయం తెలుసుకొన్న హుజూర్ నగర్ ఐసిడిఎస్ ఇంచార్జీ అయిన నిర్మలా ఫిర్యాదు మేరకు హుజూర్ నగర్ ఎస్ఐ సి హెచ్ నరేశ్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టారు.



## ఘనంగా కారంపూడి సత్యనారాయణ రాజు జన్మదిన వేడుకలు

**హాలియ జనంసాక్షి (జూలై 9 ):**
నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు శ్రీ నోముల భగత్ కుమార్ గారి సమక్షంలో బీఆర్ఎస్ నాయకుడు మరియు హాలియా మున్సిపాలిటీ 2వ వార్డ్ ఇంచార్జ్ శ్రీ కారంపూడి సత్యనారాయణ రాజు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ సందర్భంగా శ్రీ నోముల భగత్ కుమార్ గారు సత్కారంగా శ్రీ కారంపూడి సత్యనారాయణ రాజు గారిని శాలువాతో అలంకరించి, గొప్ప ఆశీస్సుల–బజీజీబిష్ట్ర కేక్ కట్ చేయించారు మరియు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రేణులు, పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున ఈ వేడుకలో పాల్గొని ఉల్లాసంగా సంబరాలు జరుపు కున్నారు. విభిన్న బీఆర్ఎస్ నాయకులు, నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకను మరింత ఉల్లాసంగా తీశారు. ముఖ్య అతిథులు: కర్ణ నర్సిరెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, నల్గొండ సుదాకర్, దోరెపల్లి వెంకటేశ్వర్లు, కడమంచి శ్రీను, సురభి రాంబాబు, పిల్లి వెంకట్ యాదవ్, గడ్డం సోము, సైదా చారి, కూరాకుల రవి, రెడ్డిపల్లి జానకి రాములు, కొండేటి అశోక్, పిట్టల శంకర్, ఊరా అఖిల్, దూపాటి మధు సుదన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిధులతో పేదలకు కార్పొరేట్ వైద్యం

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి**



**నూతనకల్, జులై 9 (జనంసాక్షి)**
సిఎం సహాయ నిధితో సామాన్యులు కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం పొందవచ్చని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలో పలువురు లబ్దిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో మండలంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సిఎం సహాయ నిధి అందేలా కృషి చేస్తానని తెలిపారు. మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కాటి వెంకటమ్మకు రూ. 45వేలు, చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ఉప్పుల కొమరయ్య కు రూ. 40వేలు, కారింగుల జ్యోత్స్నకు రూ. 15వేలు, అలుగునూరు గ్రామానికి చెందిన కొల వెంకటమ్మకు రూ. 60వేల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరుకంటి రాంకిషన్ రావు,బంటు క్రాంతి, బొల్క సైదులు యాదవ్, ఉప్పుల లింగరాజు యాదవ్, నాగయ్య, బొల్లెపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- ○గ్రామపంచాయతీల ఆదాయ వనరులను పెంచుకోవాలి
- ○గ్రామపంచాయతీల సమగ్రాభివృద్ధికి కార్యాచరణ రూపొందించాలి
- ○కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటి వరకు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రామ వనరులను వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చిన ప్రధాన సమస్యలను ప్రతి గ్రామ పంచాయతీ గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ రాబోయే మూడు సంవత్సరాల కాలానికి గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు.ప్రణాళిక తయారీలో ప్రధానంగా ఏడు అంశాలపై వివిధ శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించుకోవాలని తెలిపారు.ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా పర్యవేక్షించాలని సూచించారుస్వచ్ఛ భారత్ మిషన్ క్రింద మరుగుదొడ్లు , సామజిక ఇంకుడు గుంటలు , కమ్యూనిటీ సానిటరీ కంప్లీక్స్ మరియు ప్లాస్టిక్ వేస్ట్ మానేజ్మెంట్ యూనిట్స్ నిర్మించాలని సూచించారు.జీ రామ్ జీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల పని దినాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీఓ భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కేవలం పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, జడ్పీ సీఈఓ శిరీష, డీఆర్డీఓ పిడి సన్యాసయ్య , డీపీఓ యాదగిరి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,అధికారులు ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

**-హుజూర్ నగర్ పట్టణంలో యువకుల ఘర్షణ**
**-ఏడుగురి పై కేసు నమోదు, రూ. 2 లక్షలకు బైండోవర్ చేసిన పోలీసులు**
**-పట్టణ ఎస్ఐ నరేష్**



హుజూర్ నగర్, జూలై 09 (జనంసాక్షి) :
శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పట్టణ ఎస్ఐ నరేష్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో గత సోమవారం ఇరు వర్గాల యువకుల మధ్య జరిగిన ఘర్షణపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకున్నామన్నారు. గురువారం ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ పట్టణంలో అల్లర్లకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఘర్షణకు దిగిన ఏడుగురు యువకులకు పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ నిర్వహించామని, వారిలో మార్పు కోసం కౌన్సిలింగ్ చేశాం అని తెలిపారు. అనంతరం సత్ప్రవర్తన కలిగి ఉంటామనే నిబంధనపై, మండల తహసీల్దార్ (ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్) ఎదుట ఒక్కొక్కరిని రూ. 2 లక్షల చొప్పున సంవత్సర కాలానికి బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా, బాధ్యతాయుతంగా నడుచుకోవాలని ఎస్ఐ సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు, గొడవలకు పూనుకుంటే చట్టపరంగా మరిన్ని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన - బండి మోహన్ బాబు



**చిలుకూరు,జూలై 09 (జనంసాక్షి):**
చిలుకూరు మండల నూతన సబ్ ఇన్స్ పెక్టర్ గా బండి మోహన్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసుల సహాయాన్ని పొందాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్టేషన్ సిబ్బంది, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం ఇక్కడ ఇన్ ఛార్జ్ ఎస్ఐగా పని చేస్తున్న హనుమా నాయక్ హుజూర్ నగర్ బదిలీ అయ్యారు.



## ఉద్యాన పంటల సాగు రైతులు మల్చింగ్ డ్రిప్ ను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం కారణంగా రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున రైతులు నీటి పొదుపు పద్ధతులను అనుసరిస్తూ ఉద్యాన పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య తెలిపారు.వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులు, మల్చింగ్, నేల తేమ సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, సమతుల్య ఎరువుల వినియోగం వంటి ఆధునిక సాగు సాంకేతికతలను పాటించడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించి అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయాన్ని పొందవచ్చన్నారు.ఆయిల్ పామ్ సాగును చేపట్టవచ్చని తెలిపారు.ప్రారంభ 3 నుంచి 4 సంవత్సరాలలో అంతర పంటలుగా కూరగాయలు, పప్పుధాన్యాలు, ఇతర అనుకూల పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చన్నారు.జామ, సీతాఫలం, రేగు, సపోటా, నేరేడు వంటి తక్కువ నీటి అవసరమయ్యే పండ్ల పంటల సాగును చేయవచ్చునని పేర్కొన్నారు.టమాట, వంకాయ, బెండ, చిక్కుడు, బీరకాయ, సొరకాయ, మునగ తదితర కూరగాయల సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు.డ్రిప్ నీటిపారుదల, ప్లాస్టిక్ మల్చింగ్ ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా 30 నుంచి 50 శాతం వరకు నీటిని ఆదా చేయడంతో పాటు కలుపు నివారణ, అధిక దిగుబడి మరియు మెరుగైన నాణ్యత గల ఉత్పత్తి పొందవచ్చన్నారు. ఉద్యాన పంట లు సాగు చేసే రైతులు ప్రభుత్వం అందించే రాయితీలను సద్వి నియోగం చేసుకొని డ్రిప్, మల్చింగ్ వంటి పద్ధతులను పాటించాలని కోరారు.



## మెగా రైతు మేళాకు బయలుదేరిన మండల రైతులు

కూసుమంచి, జూలై - 9 ( జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా కింద 9 వేల కోట్ల రూపాయల లను రైతుల ఖాతాలోకి జమ చేసిన సందర్భంగా ఈనెల 10వ తేదీన జరిగే రైతు ఆశీర్వాద బహిరంగ సభ జరిగే దాని కంటే ముందే గురువారం రోజున చింతకాని మండలం మోత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద జగన్నాధపురం గ్రామంలో మెగా రైతు మేళాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి రైతులకు వ్యవసాయం లో నష్టాలు వాటిల్లకుండా సాంకేతిక నైపుణ్యతను రైతులకు వివరించడానికి వ్యవసాయ రంగంలో నైపుణ్యత కలిగిన నిష్ణాతులచే వివరించే విధంగా సుమారుగా 150 స్టాల్లను ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి తెలిపారు. ఈ మేళాకు కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, కూసుమంచి, పోచారం నుండి మూడు బస్సులలో సుమారుగా 150 మంది రైతులను ఈ మేళాకు తీసుకు వెళ్తున్నట్లు ఈ స్టాల్స్ లో నూతన విత్తనాల రకాలు, వ్యవసాయానికి సంబంధించిన యాంత్రికరణ పద్ధతులు పరికరాల పై అవగాహన, డ్రోన్స్ వాడకంలో పరిజ్ఞానం, బిందు సేద్యం సాగు, మత్స్య పరిశోధన మరియు ఇతర వ్యవసాయ అనుబంధాలకు సంబంధించిన అన్ని రకాల వాటిపై రైతులకు అవగాహన మరియు పరిశీలన కోసం తీసుకు వెళ్తున్నట్లు ఈ రైతు మేళాకు వ్యవసాయ విస్తరణ అధికారులతో పాటుగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి మరియు వివిధ గ్రామాలకు సంబంధించిన రైతులు తరలి వెళ్లారు.



## కోటయ్య సేవలు మరువలేనిది

### తెలంగాణ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లెనాగేశ్వరరావు

హుజూర్ నగర్, (జనంసాక్షి): ఇటీవల గుండెపోటుతో మరణించిన ఇట్టిమల్ల కోటయ్య కుటుంబాన్ని తెలంగాణ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లెనాగేశ్వరరావు గురువారం గోవిందపురంలో కోటయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటయ్య సేవలు మరువలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇట్టి మల్ల వెంకటేశ్వర్లు ,జ్యోతి, ఇట్టి మల్ల బెంజిమెన్ ,పల్లి అఖిల్ సృజన, జర్నలిస్ట్ కోలా నాగేశ్వరరావు,ఇట్టి మల్ల రామకృష్ణ మాధవి, ఇట్టి మల్ల జానకి రాములు శాంత, రామతారక,సుశ్రుత, దీక్షిత తదితరులు పాల్గొన్నారు.



### చిట్యాల-భువనగిరి రోడ్డు విస్తరణకు

## ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

### ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర

### హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

రామన్నపేట, జూలై 9 (జనంసాక్షి): ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న చిట్యాల?భువనగిరి రహదారి విస్తరణ పనులకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. చిట్యాల నుంచి భువనగిరి వరకు నిత్యం భారీగా వాహనాల రాకపోకలు సాగుతున్నప్పటికీ, ఇరుకైన సింగిల్ రోడ్డు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఆయన చొరవతో ఈ రహదారి విస్తరణకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. త్వరలో మంత్రివర్యుల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో, రోడ్డు నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన స్థలాన్ని నేడు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఆయన వెంట సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడో వార్డులో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

### పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత



ఖమ్మం రూరల్, జూలై 9 (జనంసాక్షి): ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట 3వ వార్డులో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. స్థానిక వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యవతి ఆధ్వర్యంలో డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగును తొలగించడం, రహదారుల వెంట చెత్తను ఎత్తివేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే చర్యలను మున్సిపల్ సిబ్బంది చేపట్టారు.గురువారం మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత వార్డును సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. పనులు నిరంతరాయంగా కొనసాగిస్తూ ప్రతి వీధిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు కూడా చెత్తను రోడ్లపై వేయకుండా పరిశు భ్రతకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్ బానోత్ దివ్య,మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ కిరణ్,కాంగ్రెస్ నాయకులు కొమరగిరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

కల్లూరు జూలై 9(జనంసాక్షి) స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాసర ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. బాసర ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన వారు రమణ శివనందిని, షేక్ ఫరిదా , కోరుట్ల జోసాత్విక , మోదుగు రాంచరణ్ 4గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు చెక్కులను స్ఫూర్తి ఫౌండేషన్ ధాతల సహకారంతో విద్యార్థులకు గురువారం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ , కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రసంగించారు. పేద కుటుంబాలలో పుట్టి ఆర్థిక పరిస్థితులను, తల్లిదండ్రుల కష్టాన్ని విద్యార్థులు అర్థం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించటం గర్వకారణం అన్నారు. మహిళలు దేనిలో తక్కువ కాదు, అన్ని విభాగాల్లో ముందుండాలి ఆడపిల్లల మీద ప్రస్తుతం జరుగుతున్నా అఘాత్యాలు చూస్తే నిజంగా చాలా బాధ అనిపిస్తుంది, కాబట్టి ప్రతి విద్యార్థి మిమ్మల్ని మీరు సంరక్షించే శక్తిగా ఉండాలి అని బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి ఉబ్బన బాబురావు మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ ఉన్నత చదువులు కొనసాగించలేని అనేక కుటుంబాలకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికంగా చేయూతనిచ్చి ప్రోత్సహించటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యా అధికారి పాఠశాల హెచ్ఎం పొదిలిపద్మ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కాంగ్రెస్ నాయకులు యాస శ్రీకాంత్, ఫౌండేషన్ కమిటీ సభ్యులు యుబాబురావు, రామకృష్ణ, .వెంకటేశ్వర్లు, వేణుబాబు, చింతలపూడి.కృష్ణ, వెంకటేశ్వరావు, ముజీమ్, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## గొట్టుపర్తి శివాజీ కుటుంబం దాతృత్వం

### మూడు లక్షల విలువైన వైకుంఠ రథం శీతల శవపేటిక వితరణ

### గ్రామ పంచాయతీ సర్పంచ్ కి అందజేత



కామేపల్లి,జూలై 9 (జనంసాక్షి): మండల కేంద్రమైన కామేపల్లి గ్రామానికి చెందిన అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ కుటుంబం మానవ దాతృత్వం తో మరోసారి చాటుకుంది గ్రామానికి సుమారు 3 లక్షల విలువైన వైకుంఠ రథం శీతల సేవ పేటికలను గురువారం స్థానిక గ్రామపంచాయతీ కి అప్పగించారు ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ఉమ్మడి కామపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పేద ప్రజలు కుటుంబాలలో విషాద సంఘటనలు జరిగితే శవపేటికలు వైకుంఠ రథాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటి కోసం పట్టణాల నుండి అద్దెకు తీసుకురావాల్సి వచ్చే పరిస్థితి ఉంటుందని దీన్ని అధిగమించేందుకు తన తల్లి తండ్రి అయిన గొట్టుపర్తి సీతారామయ్య రంగమ్మ దంపతుల జ్ఞాపకార్థం తన కుటుంబ సభ్యులు సుమారు మూడు లక్షల రూపాయలతో దీనిని తయారు చేయించి అప్పగించడం జరిగిందని అన్నారు తనకు దైవం కల్పించిన దాంట్లో కొంత గ్రామానికి సహాయం చేయాలని సంకల్పంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు దేవాలయ నిర్మాణంలో కూడా తనవంతు కృషి చేస్తున్నానని గ్రామస్తులు ముందుకు రావాలని కోరారు రామకృష్ణాపురం కామేపల్లి పంచాయతీ లకు చెందిన వారు వినియోగించుకోవాలని కోరారు శివాజీ కుటుంబ సభ్యులు గతంలో పాఠశాలలో వివిధ కార్యాలయాలకు లక్షలాది రూపాయల విలువైన భూములను విరాళంగా అందజేశారు గ్రామానికి విలువైన వస్తువులను అందజేయటం హర్షణీయమని సర్పంచ్ హజ్మీరా బుల్లి గ్రామస్తులు కొనియాడారు అనంతరం శివాజీని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అజ్మీర హరినాయక్ మాజీ సర్పంచ్ లు అజ్మీర హరినాయక్ రాందాస్ నాయక్ కోర్ర రాములు భూక్య సీతారాములు శ్రీనివాస్ యర్ర తిరుపతిరావు హరాజాన నాయక్ రాజు జల్లి రాములు పాప్యా నాయక్ కర్లపాటి రాజేందర్ కేశ గాని నాగయ్య బండి నరసింహారావుఅల రాము కన్నమాల రాంబాబు జక్కుల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావం పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

**○తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి**

**○ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 9 (జనం సాక్షి)**
సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో నీటి నిల్వలు, ఖరీఫ్ పంటల ప్రణాళికపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జూలై 9 నాటికి రాష్ట్రంలో 15 శాతం వర్షపాతం లోటు నమోదైంద న్నారు. 14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 19 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు.సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేయవద్దని స్పష్టమైన సందేశం ఇవ్వాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. రైతు వేదికలు, ప్యాక్స్‌ల ద్వారా రైతులకు నీటి లభ్యత, వర్షపాతం అంచనాలపై విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి రైతు వాస్తవ పరిస్థితులను తెలుసుకుని పంటలు సాగు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణం, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజా ప్రతినిధులు, రైతులకు సమాచారం అందించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వరద పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద వస్తే వెంటనే నీటిని ఎత్తిపోసేలా పంపింగ్ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని, అప్పటివరకు అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ సూపర్ ఎల్‌నినో పరిస్థితి వాస్తవమని, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలని అన్నారు. రాష్ట్రంలో 132 లక్షల ఎకరాల సాగు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 55 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందన్నారు. జిల్లాలోని నీటి వనరుల పరిస్థితిని పరిశీలించి పంటల వైవిధ్యీకరణను విస్తృతంగా ప్రోత్సహించాలని, ఆయిల్‌పామ్, ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమకు అనుకూల పంటలు, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని నీటి లభ్యత, పంటల సాగు పరిస్థితులను సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, ఎస్ ఈ రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





**రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం వెంటనే**

## స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి

**రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక**

హుజూర్ నగర్, జూలై 9 (జనంసాక్షి):
రాష్ట్రంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని చేశారు రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. గురువారం హుజూర్ నగర్ లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, మట్టపల్లి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి టెంపుల్ రజక సత్రం చైర్మన్ పిల్లుట్ల కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపి రజక మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేదేమైనా ఉందా.. మాటలతోనే సరిపెడతారా? రజకుల సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని గుర్తించి ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం రజక సమాజాన్ని ఉపయోగించుకోవడం మానేసి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్లానపు సత్యనారాయణ, జిల్లా నాయకులు దుగ్గి వర్మ , హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు తాతరాజు రామలింగం,చింతలపాలెం మండల ఉపాధ్యక్షులు పరిమ వీరయ్య,కీతవారి గూడెం గ్రామ వార్డు మెంబర్ గూడెపు వెంకటేష్,, హుజూర్ నగర్ ఇస్త్రీ షాపుల అధ్యక్షులు ఇందిరాల నర్సయ్య,యలమంద సుందరం వడ్లానపు శ్రీను, కోమర్ రాజు నాగయ్య, గూడెపు నాగరాజు, పాలెల్లి అంజయ్య ,పాలెల్లి వెంకటేష్, అలవాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ



**హుజూర్‌నగర్, (జనంసాక్షి):**
పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విద్యార్థులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించామని ఏబీవీపి కార్యకర్త నవీన్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తి, విద్యార్థి హక్కులు, జాతీయ చైతన్యం, సమాజ సేవ అనే సందేశాలతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. ఏబీవీపి 1949 జూలై 9న స్థాపించబడింది అన్నారు. విద్యార్థుల ఐక్యత, క్రమశిక్షణ, దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థి శక్తి దేశ శక్తి అనే భావనతో ప్రతి విద్యార్థి సమాజ సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఎబివిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓటు హక్కు పరిరక్షణకు బీఆర్ఎస్ ప్రత్యేక చొరవ అడ్డగూడూరులో SIR హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**అడ్డగూడూరు, జూలై 9 (జనంసాక్షి):**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సూచనల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఈ హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు.ఈ హెల్ప్ డెస్క్ ద్వారా ఓటర్లకు ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాలను ఉచితంగా నింపించడం, అవసరమైన వివరాలను నమోదు చేయించడం, ప్రక్రియపై అవగాహన కల్పించడం, సందేహాలను నివృత్తి చేయడం వంటి సేవలను అందిస్తున్నారు.ఈ సందర్భంగా కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు. ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేలా బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తూ అవసరమైన సహాయాన్ని అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్, టౌన్ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి, సర్పంచ్ పూజారి వనజ?సైదులు, ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్, నాయకులు లింగాల అశోక్ గౌడ్, కాదరి సైదులు, అంతోని, గజెల్లి రవి, గుడెపు పరమేష్, చిత్తలూరి నరేష్ గౌడ్, శీలం దావీద్, పయ్యావుల రమేష్, మహేష్, మచ్చగిరి, బోనాల మహేందర్, చిప్పలపల్లి నరేందర్, పొన్నాల నవీన్ కుమార్, జక్కుల రవి, బీఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**వలిగొండ, జూలై 9 (జనం సాక్షి )**
ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాదికార సంస్థ అధికారి కట్ట భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని టేకులసోమారం, అరుర్ గ్రామ పంచాయతి కార్యాలయాలలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జయరాజ్ ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించి మాట్లాడుతూ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, వయో వృద్ధుల సంక్షేమం, బాల్య వివాహల నిర్మూలన, మాదకద్రవ్యాల నిర్మూలన, బాల కార్మిక నిషేధం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలను అన్నారు. ఈ కార్యక్రమంలో పనుమటి మమతా నరేందర్ రెడ్డి, సుక్క ముత్యాలు, నారగోని రాజశేఖర్ ,పారా లీగల్ వారెంటీలు కానుగంటి శ్రీశైలం, పంచాయతి కార్యదర్శులు రమేష్, స్వరూప ,రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై జూమ్ సమావేశంలో ఎమ్మెల్యే కుంభం



**భువనగిరి, జూలై 9 (జనం సాక్షి)**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జూమ్ సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ పాల్గొని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే భవిష్యత్ కార్యాచరణ, పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై సమగ్రంగా చర్చించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, పార్లమెంట్ కోఆర్డినేటర్లు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, అసెంబ్లీ ఈఆర్ఓ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువనేతకు పట్టం

## ○15 ఏళ్ల సేవకు దక్కిన గుర్తింపు
## ○పీఏసీఎస్ చైర్మన్ గా ఎన్నికైన శ్యామ్ గౌడ్
## ○యూత్ ను బలోపేతం చేయడంలో కీ రోల్
## ○అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించిన శ్యామ్



**బీబీనగర్ (జనంసాక్షి):**
పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు ఎప్పటికైనా గుర్తింపు దక్కుతుందన్న దానికి పీఏసీఎస్ చైర్మన్ నియామకం నిదర్శనంగా నిలిచింది. సామాన్య కార్యకర్తగా పార్టీలో చేరి పదిహేనేళ్ల పాటు పార్టీకి సేవ చేస్తూ కార్యకర్తల బలోపేతానికి కృషి చేస్తున్న బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన పొట్టోల శ్యామ్ గౌడ్ కు పీఏసీఎస్ పదవి వరించింది.

**కార్యకర్తగా మొదలైన రాజకీయ ప్రస్థానం:**
పుట్టిన గ్రామానికి సేవ చేయాలనుకున్న తపనతో తాను చేస్తున్న ఉద్యోగాన్ని వదులుకొని గ్రామంలోని సేవా కార్యక్రమాలు మొదలు పెట్టిన శ్యామ్ గౌడ్ గ్రామానికి సర్పంచ్ కావాలన్నా ఆలోచన తనను రాజకీయాల వైపు మళ్ళించాయి. దీంతో 2008లో కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్యామ్ గౌడ్ కు 2009లో బీబీనగర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా పనిచేసే అవకాశం దక్కింది. మండల వ్యాప్తంగా గ్రామీణ స్థాయిలోని పార్టీలో యూత్ బలోపేతానికి శ్యామ్ గౌడ్ చేసిన కృషిని పార్టీ గుర్తించడంతో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీ నియమించింది. 2011లో జిల్లా ఉపాధ్యక్షుడిగా, 2013 నుంచి 14 వరకు భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 2014 నుంచి 2023 వరకు బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. దీంతో మండల జిల్లా స్థాయిలో శ్యామ్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీలోని మంచి గుర్తింపు లభించడంతోపాటు ప్రధాన నేతలతో సత్సంబంధాలు ఏర్పడ్డాయి. గ్రామంలోని సర్పంచ్ కావాలనుకున్న తనకు రిజర్వేషన్ కలిసి రాకపోవడంతో 2014లో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో తన సతీమణి నవనీతను గ్రామం నుంచి ఎంపీటీసీగా బరిలో దింపి భారీ విజయాన్ని సాధించారు. అలాగే 2019 లో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన శ్యామ్ గౌడ్ టిఆర్ఎస్ అభ్యర్థి పై స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయాడు. దీంతో మండల స్థాయిలో శ్యామ్ గౌడ్ కు మంచి గుర్తింపు లభించడంతో పాటు గ్రామాల్లో పట్టు పెరిగింది. తన గ్రామానికి సర్పంచ్ కావాలనుకున్న శ్యామ్ గౌడ్ తనకు అవకాశం కలిసి రాకపోయినా గ్రామంలోని ఇద్దరు సర్పంచులను తన సొంత ఇమేజ్ తో రెండు పర్యాయాలు వరుసగా గెలిపించుకోగలిగాడు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో శ్యామ్ గౌడ్ కు పట్టు పెరగడంతో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం లభించింది. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో బీబీనగర్ మండలం నుంచి మెజార్టీ రావడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో శ్యామ్ గౌడ్ ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉండడంతో మండలంలోని ప్రధాన నేతగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీబీనగర్ మండలంలో పదేళ్లపాటు పార్టీ బలోపేతానికి కృషి చేసి కార్యకర్తలకు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు, ఉద్యమాలలో కీలక పాత్ర వహించాడు శ్యామ్ గౌడ్. అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ నుంచి ఎదురైన ప్రతి ఘటనలను అధిగమించి పోరాటం చేసి ప్రధాన ప్రతిపక్ష నేతగా నిలిచిన కాంగ్రెస్ సైనికుడు శ్యామ్ గౌడ్ కు పిఏసిఎస్ చైర్మన్ పదవి లభించడం పట్ల కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన శ్యామ్ గౌడ్ తో పాటు డైరెక్టర్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తనను గుర్తించి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపిన శ్యామ్ గౌడ్ మండలంలోని రైతుల సమస్యల పరిష్కారం కోసం పిఏసిఎస్ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని శ్యామ్ గౌడ్ తెలిపారు.



## భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్య

**తుంగతుర్తి జులై 9 (జనంసాక్షి)**



భార్యను హత్య చేసి భర్త ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది, స్థానిక సీఐ ఉపేందర్ రావు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన భార్య భర్తలైన కోట సత్యనారాయణ (66) కనుక లక్ష్మి (62) మధ్యన కుటుంబ కలహాలు జరుగుతుండేవి గ్రామంలో అల్లం ఎల్లిగడ్డ వ్యాపారం చేసి సంపాదించిన సొమ్ములో బిడ్డకు పెడుతుందని సత్యనారాయణ తరచూ తగాదా పడే వారిని తెలిపారు, ఈ విషయంపై భర్త చేసే వేధింపులు తట్టుకోలేక పెద్ద కుమారుడి దగ్గరికి వెళ్ళింది, ఇటీవల ఆమె ను గ్రామ పెద్ద మనుషులు గ్రామానికి తీసుకువచ్చి సర్ది చెప్పి ఇంట్లో ఉంచారు, బుధవారం రాత్రి భార్య భర్తలు గొడవపడి కుమారులకు ఫోన్ చేశారు వారు కూడా కాన్ఫరెన్స్లో మాట్లాడి గొడవ పడొద్దు అని చెప్పారు, దీంతో బుధవారం రాత్రి ఇద్దరి మధ్య మాట పెరగడంతో కోపంతో తన భార్య తలపై రాడ్ తో బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావం జరిగి మృతి చెందింది దీంతో భయాందోళనకు గురైన సత్యనారాయణ తన మరణ వాంగ్మూలాన్ని రాశి తన పెట్టెలో నాలుగు లక్షల 90 వేల రూపాయల అప్పు పత్రాలు ఉన్నాయని వాటిని కొడుకులు చెరి సమానంగా పంచుకోవాలని ఉరివేసుకొని మృతి చెందాడు, మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కూతురు కలరు, దీంతో గ్రామంలో ఒకే కుటుంబంలో భార్యాభర్తలు మృతి చెందిన పట్ల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి మృతుల కుమారుడు కృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు సంఘటన స్థలాన్ని సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్ పరిశీలించారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం యాదగిరి

**రామన్నపేట, జూలై 9 (జనంసాక్షి):**
ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను గురువారం ఆయన క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ పీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి గడ్డం యాదగిరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం గడ్డం యాదగిరి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించినట్లు తెలిపారు. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిమల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





## రైతు మేళాకు కల్లూరు నుండి తరలివెళ్లిన రైతులు

**కల్లూరుజూలై 9(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో ని జగన్నాధపురం లో ఏర్పాటుచేసిన రైతు మేళా కార్యక్రమానికి కల్లూరు మండలం నుండి రైతులు 3 బస్సుల్లో స్వచ్ఛందంగా గురువారం తరలివెళ్లారు. రైతు మేళా కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్న బస్సులనుకల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జున్ రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కల్లూరు మండల వ్యవసాయ శాఖ అధికారిణి మాదాబత్తుల రూపా, కల్లూరు ఎంపీడీవో చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు సోదరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ను సన్మానించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు



**రామన్నపేట, జూలై 9 (జనంసాక్షి):**
రామన్నపేట మండలం బాచుప్పల ప్రాథమిక పాఠశాలలో 3 ఉన్న అడ్మిషన్స్ 19 కు పెరగడం లో కీలకపాత్ర పోషించిన సర్పంచ్. పాఠశాల ఉపాధ్యాయులకు సహకరించడమే కాకుండా ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తన 2 వ తరగతి అమ్మాయిని తమ ఊరి ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ఒక విద్యా వాలంటీర్ ను నియ మించి ఆదర్శంగా నిలిచిన బాచుప్పల సర్పంచ్ బాచుప్పల మాధవీ భూపాల్ ను మునిపంపుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి అభినందించి సన్మానించారు. గురువారం పాఠశాల తనిఖీ లో భాగంగా బాచుప్పల పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను ప్రశంసించారు . ఇదే విధంగా ప్రతీ ఊరి ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను పరి రక్షించుకోవాలని కోరారు. అదే విధంగా ప్రతీ పాఠశాలలో కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలని, వాటర్ ట్యాంక్ లను శుభ్రంగా ఉంచుకోవాలని, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని, మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని సూచించారు. కుంకుడు పాముల, సూరారం, తుర్కపల్లి పాఠశాలలను కూడా సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

గుండాల, జూలై 9(జనం సాక్షి);
గుండాల మండలానికి చెందిన వ్యక్తి అనుమానాస్పదంతో చెందిన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెన్నెలబైలు గ్రామానికి చెందిన కిన్నెర శ్రీను(24)గురువారం ఉదయాన్నే గుండాలకు వచ్చి తన స్వగ్రామానికి వెళ్లేందుకు స్థానిక పెట్రోల్ బంక్ వద్ద ఉన్నాడు. అప్పటికే ఇల్లందుకు చెందిన ఓ ఆటో గుండాలకు కిరాయికి వచ్చి చెట్టుపల్లి మీదుగా ఇల్లందు వెళ్తున్నారు. కాగా పెట్రోల్ బంక్ వద్ద ఉన్న మృతుడు వారి ఆటోలో వస్తానని చెప్పి ఎక్కాడు. కొంత దూరం వెళ్లాక ఏం జరిగిందో తెలియదు. ఆటో యాజమాని అక్కడ దింపి తిరిగి గుండాల మీదుగా ఇల్లందు వెళ్తున్నాడు. సమీపం లోని చేను వద్ద ఉన్న రైతులు గమనించి గుండాల ఆసుపత్రికి తరలించి, పోలీసులకు సమాచారం అందించారు. ఆటోను వెంబడించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఆసుపత్రికి తరలించిన వ్యక్తి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆటోలోని వ్యక్తులు మద్యం మత్తులో ఉన్నారని, పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించామని, విచారణ అనంతరం కేసుకుసంబంధించివివరాలువెల్లడిస్తామనిపోలీసులు తెలిపారు.

# పాటల పెద్దన్న అరుణోదయ నాగన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

## సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య

## ఈనెల 13న రాజారం గ్రామంలో సనీస్మరణ సభను జయప్రదం చేయండి



**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**
ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన విప్లవ గాయకుడు, పాటల పెద్దన్న అరుణోదయ నాగన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ... అన్నారు ఈరోజు రాజారనీ గ్రామంలో ముఖ్య కార్యకర్తల జనరల్ వాడే జరిగింది. ఈ జనరల్ బాడీ ని ఉద్దేశించి బండారి ఐలయ్య మాట్లాడుతూ కామ్రేడ్ నాగన్న సంస్మరణ సభ ఈనెల 13వ తారీకున రాజారం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉంటుందని ఈ సభను ప్రజలు, కళాకారులు, ప్రజాసంఘాల కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. విలాసవంతమైన జీవితాన్ని గడిపే అవకాశాలు ఉన్నప్పటికీ వాటన్నింటినీ తృణప్రాయంగా తిరస్కరించి పేద ప్రజల పక్షాన నిలబడిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ నాగన్న అని ఆయన కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని స్వయంగా గత ప్రభుత్వం ఆహ్వానించినా, ప్రజల మధ్యే ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలనే సంకల్పంతో ఆ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించిన అరుదైన విప్లవకారుడని పేర్కొన్నారు. నాగన్న తన జీవితాన్నే కాదు, తన కుటుంబాన్నీ ప్రజా ఉద్యమాలకు అంకితం చేసిన ఆదర్శవంతుడు. రైతులు, కూలీలు, అణగారిన వర్గాల బాధలను తన పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా చైతన్యాన్ని రగిలించిన సాంస్కృతిక యోధుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. నాగన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన పాటలు, ఆశయాలు, ప్రజల కోసం సాగించిన పోరాట స్ఫూర్తి ఎల్లప్పుడూ ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ పేద ప్రజల హక్కుల సాధన కోసం మరింత పట్టుదలతో ఉద్యమాలను కొనసాగించడమే నాగన్నకు అందించే గొప్ప నివాళి అని అన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించనున్న నాగన్న సంస్మరణ సభకు ప్రజలు, ప్రజాసంఘాలు, కళాకారులు, ప్రజాస్వామ్యవాదులు, యువత పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ(ఎంల్) న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు ఏనుగుల చంద్రారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అరుణోదయ జిల్లా అధ్యక్షులు పోలిప్పొంగు నాగయ్య పార్టీ డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి,గడ్డం శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు,షబ్బీర్,పట్టాభి,పేరం వెంకటేశ్వర్లు, వీరబోయిన మల్లయ్య, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అరుణోదయ నాగన్నకు సంతాపసభ

## భద్రాద్రి జిల్లా నాయకులు సారంగపాణి బట్టు ప్రసాద్

**ఆళ్లపల్లి జులై 9( జనంసాక్షి)**
మండల కేంద్రంలో భగత్ సింగ్ సెంటర్లోని అరుణోదయ సాంస్కృతిక సేనా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి తెలంగాణ రాష్ట్ర నాయకులు అమరులు అరుణోదయ గాయకులు నాగన్న సంతాప సభను అరుణోదయ మండల అధ్యక్షులు పూనెం సత్యం మాట్లాడుతూ ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి ఎన్నో పాటలు పాడి జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు ఏఐకేఎంఎస్ డివిజన్ సీనియర్ నాయకులు బత్తిని సత్యం,నాగన్న చిత్రపటానికి పూలతో నివాళులర్పించడం జరిగిందని అన్నారు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి బట్టు ప్రసాద్,ఏఐకేఎంఎస్ భద్రాద్రి జిల్లా నాయకులు పూనెం రంగయ్యలు మాట్లాడుతూ ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన విప్లవ గాయకుడు,పాటలఊట అరుణోదయ నాగన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఖమ్మం వరంగల్ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో విప్లవోద్యమంలో అమరులైన అమరవీరులను స్మరిస్తూ నాగన్న అనేక పాటలు పాడారని ప్రధానంగా ఆదివాసి ముద్దుబిడ్డ ఉద్యమ నేత కొమరం భీమ్,పోట్ల రామనర్సయ్య నీలం చంద్రయ్య బాటన్న కాచనపల్లి అమరులు,గుండాల ప్రాంత సుపరిచితులు లింగన్న లాంటి అమరులకు ఎన్నో పాటలు పాడి పేద ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు.నాగన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్లడమే అర్పించే నిజమైన నివాళి అన్నారు.విలాసవంత జీవితాన్ని గడిపే అవకాశాలు ఉన్నప్పటికీ వాటన్నింటినీ తృణప్రాయంగా పక్కన పెట్టి,పేద ప్రజల పక్షాన నిలబడిన మహోన్నత వ్యక్తి నాగన్ననేనని కొనియాడారు.ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని స్వయంగా గత ప్రభుత్వం ఆహ్వానించినా,ప్రజల మధ్యేనే ఉండి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలనే సంకల్పంతో అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించిన అరుదైన విప్లవకారుడని జీవితాన్నే కాదు,తనకుటుంబాన్నీ ప్రజాఉద్యమాలు అంకితం చేసిన ఆదర్శవంతుడని, రైతులు,కూలీలు, అణగారిన వర్గాల కష్టాలు ఇబ్బందులను పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజాచైతన్యాన్ని రగిలించి సాంస్కృతిక యోధుడిగా చిరస్థాయిగా ప్రజల మదిలో నిలిచిపోతారన్నారు.నాగన్న చూపిన మార్గంలో నడుస్తూ పేదప్రజల హక్కుల సాధనకోసం మరింత పట్టుదల ఉద్యమం కొనసాగించడమే నాగన్నకు అందించే గొప్ప నివాళి అన్నారు. ఈ నేపథ్యంలో జులై 11న ఇల్లెందులో నిర్వహించే నాగన్న సంస్మరణ సభకు భారీ ఎత్తున ప్రజలు,కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసి పార్టీ నాయకులు మెస్సు గోపాల్, బొర్రవెంకన్న, అటికం శేఖర్,బత్తిని సత్యం,ఎనగంటి లాజర్, బొమ్మెర్ల వీరన్న, పూనెంమంగ,తోటవీరభద్ర,రమేష్,బత్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఓటరు తమ ఓటు హక్కును కోల్పోకుండా బూత్ లెవెల్ ఏజెంట్లు బాధ్యతగా వ్యవహరించాలి

## బి ఎల్ ఎ ల సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పిలుపు



కామేపల్లి,జూలై 9 (జనంసాక్షి):-
అర్హులైన ఓటరు తమ ఓటు హక్కును కోల్పోకుండా ప్రతి ఓటు హక్కు పరిరక్షణకు కృషి చేయాలని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ కోరారు.కామేపల్లి మండలం పరిధిలోని కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ మండల పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ లతో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.బీఎల్ ఏ లు సైనికుల్లా వ్యవహరించాలన్నారు.ముఖ్యంగా మహిళా ఓటర్ల విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని,ఏ ఒక్క అర్హుడు ఓటుహక్కును కోల్పోకుండా చూడాలని కోరారు.ప్రతి అర్హుడికి ఓటుహక్కు- ప్రతి ఓటుకు రక్షణ అనే లక్ష్యంతో బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ఇల్లందు నియోజకవర్గ నాయకులు లక్కినేని సురేందర్,మండల నాయకులు మూడ్ కృష్ణ ప్రసాద్ మల్లెంపాటి శ్రీనివాసరావు,సామ మోహన్ రెడ్డి, వడియాల కృష్ణారెడ్డి, కాట్రాళ్ల రాంబాబు, ముచ్చర్ల గ్రామ సర్పంచ్ లూసి, బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు,బిఎల్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలకు కేంద్రంగా ఎం.వి.పాలెం పీహెచ్‌సీ

**○ప్రభుత్వ ఆసుపత్రిపై పెరుగుతున్న గ్రామీణ ప్రజల విశ్వాసం..**

**○తల్లీ-బిడ్డలకు సురక్షిత సేవలు.. పెరుగుతున్న సాదరణ ప్రసవాల సంఖ్య..**



**ఖమ్మం రూరల్,జూలై 9 (జనంసాక్షి):**
గ్రామీణ ప్రాంత గర్భిణులకు సురక్షిత ప్రసూతి సేవలు అందిస్తూ అందరీ మన్ననలు పొందుతున్న ఖమ్మం రూరల్ మండలంలోని ఎం.వెంకటాయా పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) సాధారణ ప్రసవాలకు నమ్మకమైన కేంద్రంగా నిలుస్తోంది.ఒకప్పుడు చిన్న చిన్న చికిత్సలకు మాత్రమే పరిమితమైన ప్రభుత్వ ఆసుపత్రి నేడు నాణ్యమైన వైద్య సేవలతో సాధారణ ప్రసవాలకు మొదటి ఎంపికగా మారుతోంది.వైద్యులు,సిబ్బంది అంకితభావంతో సేవలందించడంతో మండలంలోని పలు గ్రామాల గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రినే ఆశ్రయిస్తున్నారు.

**ప్రైవేట్‌కు దీటుగా పీహెచ్సీలో మెరుగైన వైద్య సేవలు.**

ఎం.వెంకటాయాపాలెం పీహెచ్‌సీలో గర్భిణులకు గర్భధారణ ప్రారంభం నుంచి ప్రసవానంతర సంరక్షణ వరకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండటంతో ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది.అనవసర మైన శస్త్రచికిత్సలకు దూరంగా ఉండి సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో రూరల్ మండలంలో పలు గ్రామాలలో నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు రావడంతో పి హెచ్ సి పరిసర ప్రాంతాలు రోగులతో రద్దిగా మారుతుంది.




**విజయవంతమైన మరో సాధారణ ప్రసవం**

రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బి.మరియమ్మ (26) గురువారం తెల్లవారుజామున 3.40 గంటలకు పీహెచ్‌సీలో విజయవంతంగా సాధారణ ప్రసవం నిర్వహించారు.ఆమెకు 3.3 కిలోల బరువున్న ఆరోగ్య వంతమైన మగ శిశువు జన్మించాడు. ప్రసవా నంతరం తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.ఇటీవల కాలంలో మే నెలలో 8 జూన్ నెలలో 5 సాధారణ కాన్పులు విజయవంతంగా నిర్వహించారు.

**తల్లీ-బిడ్డలకు ప్రత్యేక సంరక్షణ.**

ప్రసవం అనంతరం వెంటనే తల్లిపాలు ప్రారంభించగా,శిశువుకు విటమిన్-కే ఇంజెక్షన్,జనన డోస్ టీకాలు అందించారు. తల్లీ?శిశువుల ఆరోగ్యాన్ని వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోంది.

**ప్రభుత్వ ఆసుపత్రుల వైపు ప్రజల మొగ్గు.**




నాణ్యమైన వైద్య సేవలు,ఉచిత చికిత్స, అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉండటంతో గ్రామీణ ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలనే ఆశ్రయిస్తున్నారు. ఎం. వెంకటాయాపాలెం పీహెచ్‌సీ అందిస్తున్న సేవలు గ్రామీణ ప్రాంత గర్భిణులకు భరోసాగా మారి,సాధారణ ప్రసవాలకు ఆదర్శ కేంద్రంగా గుర్తింపు పొందుతోంది.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన సేవలు అందిస్తున్నాం.**

**పీ హెచ్ సీ వైద్యురాలు కనకదుర్గ.**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలు, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,గర్భిణులు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలనే వినియోగించుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వున్నా వారు పీహెచ్‌సీ ని వినియోగించుకోవాలని అన్నారు.

# వనజ మృతికి ప్రభుత్వమే కారణం

## పోడు భూముల పట్టాల కోసం పోరాడుతాం టీఆర్ఎస్ వ్యవస్థాపకురాలు కవిత



**గుండాల,జూలై 09 (జనంసాక్షి);**
శంభునిగూడెం గ్రామంలో వనజ తన బిడ్డ మృతికి ప్రభుత్వమే పూర్తి భాధ్యత వహించాలని, కుటుంబానికి ఆర్థికంగా, ఉద్యోగం అవకాశం కల్పించాలని టీఆఎర్ఎస్ పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గురువారం ఆమె మండలంలో పర్యటించారు. ఇటీవల శంభూనిగూడెం గ్రామానికి చెందిన చాట్ల వనజ ప్రసవ వేదనతో గుండాల, ఇల్లందు, ఖమ్మం ఆసుపత్రికి తరలించే క్రమంలో తల్లి బిడ్డలు సకాలంలో వైద్యంఅందని కారణంతోనే మృతి చెందిన సంఘనటలో భాగంగా ఆ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఆసుపత్రిలో సరిపడా సిబ్బందిని నియమించక పోవడం.

రెండు ఆంబులెన్స్లు ఉండాల్సి ఉండగా ఒకటే ఉండడంతో జాప్యం, వైద్యులు నిర్లక్ష్యంతో రెండు ప్రాణాలు పోయాయని అన్నారు. ఆ తర్వాత ఆమెను కాల్చిన కాష్టంలో ఓ కత్తెర బయటపడటం వైద్యుల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థం అవుతుందన్నారు. అప్పటి కపుడు కమిటివేసి అందుబాటులో లేని ఓ వైద్యుడిని సస్పెండ్ చేసి, మిగతా వారికి నోటీసులు ఇవ్వడం సరైంది కాదన్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేసి, సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కత్తెర ఎలా వచ్చింది. వైద్యం ఎలా జరిగిందని అనే కోణాలలో విచారణ చేపట్టాలన్నారు. గుండాల ఆసుపత్రిలో సరైన వైద్య సదుపాయాలు లేవని, సిబ్బంది సరిపడా లేరన్నారు. 100పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయలని. ఏజేన్సీలో పూర్తి స్తాయిలో మెరుగైన వైద్యం అందించాలన్నారు. భార్య చనిపోయిందని అధైర్యపడొద్దని కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు.

**పోడు భూముల హక్కులకై పోరాడుతాం:**
ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములను నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసీలకు హక్కు పత్రాలు ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని కవిత అన్నారు. పోడు భూముల విషయంలో ఫారెస్టు అధికారులుజోక్యం చేసుకుని గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ట్రంచ్లు కొట్టడం నిలుపుదల చేయాలని పోడు భూముల పట్టాల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ట్రంచ్ కొడుతూ పోడు రైతులను సాగు సమయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గుండాల తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. తెలంగాణ తల్లి. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టి నాయకులు పాల్గొన్నారు.



## ఈశ్వర మాదారేశ్వర ఓం నమశ్శివాయః మార్ మ్రోగిన శివనామస్మరణం

**కూసుమంచి, జూలై - 9 ( జనం సాక్షి ) :**
మండలంలోని ఈశ్వర మాదారం గ్రామంలో గత కొంతకాలంగా నిర్మాణంలో ఉన్న శివాలయం గ్రామంలోని రైతులు మరియు గ్రామ ప్రజలు దాతల సహకారంతో ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయం పూర్తి కావడంతో గురువారం రోజున ఆలయ విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగినది. ఆలయ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి యందు బంధువులు మరియు మిత్రుల రాకతో గ్రామం కోలాహలంగా మారింది ఉదయం తొమ్మిది గంటల 40 నిమిషాలకు వేద పండితుల వేద పారాయణంతో యజ్ఞ యాగాదుల అనంతరం రాతితో ఏర్పాటుచేసిన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ట చేసి అనంతరం ఆలయంలో శివలింగాన్ని వేదమంత్రాల నడుమ వేద పారాయణంతో శివలింగాన్ని అత్యంత భక్తితో భక్తుల శివనామస్మరణ మధ్య శివలింగాన్ని ఆలయంలో ప్రతిష్ట చేశారు అనంతరం గ్రామంలో గంగామాతాలయాన్ని మరియు ముత్యాలమ్మ దేవాలయాన్ని ప్రాణ ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి మరియు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, గ్రామ సర్పంచ్ కొలిశెట్టి శ్రీను, సి డి సి చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, శివాలయ నిర్మాణ మరియు ప్రతిష్ట కమిటీ గ్రామ పెద్దలు, వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు గ్రామ ప్రజలు వివిధ గ్రామాలకు సంబంధించిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఎర్రుపాలెం,జులై 9 (జనంసాక్షి):**
రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎర్రుపాలెం లో గురు వారం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల10 వ తేదీన చింతకానిలో జరగనున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఎరుపాలెం మండలం నుండి పదివేల రెండు వందల మంది కార్యకర్తలు తగ్గకుండా క్లస్టర్ ఇంచార్జిలు గ్రామ నాయకులు ప్రజలను తరలించాలని మధిర ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, సీనియర్ నాయకులు,ఐలూరి.వెంకటేశ్వర్ రెడ్డి,శీలంప్రతాపరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల,సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి.సుధాకర్ రెడ్డి, ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,బొగ్గుల.శ్రీనివాస్ రెడ్డి, బొగ్గుల.గోవర్ధన్, రెడ్డి, అనుమోలు. కృష్ణారావు, తలపురెడ్డి.నాగిరెడ్డి, శీలం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీనివాసరావు మల్లెల.లక్ష్మణరావు, కర్నాటి, సుధాకర్ రెడ్డి, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి కృష్ణారెడ్డి వెంకటరామిరెడ్డి పిచ్చిరెడ్డి, మొగిలి.అప్పారావు, సర్పంచులు, వేమిరెడ్డి, అన్నపూర్ణ, నండ్రు.అశ్విని, ముక్కర.రామకృష్ణారెడ్డి, గుర్రాల,పుల్లారెడ్డి, దేవరకొండ.శీను, దేవరకొండ.రాజీవ్ గాంధీ, గుడేటి.బాబు, దేవరకొండ.అనిల్ కుమార్, సుధాకర్, బాలరాజు, దేవరకొండ.రవి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కవిత పర్యటన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచుంచుపల్లి మండలం జనం సాక్షి.**
కొత్తగూడెంలో టిఆర్ఎస్ అధ్యక్షురాలు హెచ్ఎంఎస్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సింగరేణి బాయి బాటలో భాగంగా.. చుంచుపల్లి మండలం పీవీకే 5 మైన్ కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించారు .. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేనతెలంగాణ రాష్ట్రంలో కొత్తగా రాజకీయ శక్తిగా అవతరించిందన్నారు..తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తర్వాత సింగరేణి కార్మికుల కోసమే పనిచేస్తున్నామని,కొత్త పార్టీని ఆశీర్వదించమని బాయి బాట కార్యక్రమం పెట్టుకున్నట్లు తెలిపారు..తెలంగాణ సాధనకు నిలబడ్డ సింగరేణి కార్మికులకు హెచ్ఎంఎస్ యూనియన్ అండగా నిలబడుతుందని హామి ఇచ్చారు.గతంలో మెడికల్ బోర్డులు నిర్వహణకు కృషి చేశామని,ఫలితంగా 20వేల మంది యువ రక్తం సింగరేణిలో పనిచేస్తుందన్నారు.డిపెండెంట్ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 30 నెలలో ఒక్కసారి మెడికల్ బోర్డు నిర్వహించిందని, అది కూడాఅవినీతిమయమని విమర్శించారు.మెడికల్ బోర్డు కోసం ఈనెల 20 నుంచి రామగుండంలో గాంధేయ మార్గంలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తామన్నారు.కిషన్ రెడ్డి ఒక తాడిచెర్ల టు బొగ్గుబాయిని సింగరేణికి ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారు..16 మైన్స్ సింగరేణికి ఇచ్చేవరకు కిషన్ రెడ్డి వెంట పడతామన్నారు.బయ్యారం గనులు సింగరేణి ఆధ్వర్యంలో నడవాలని కొట్లాడుతామన్నారు. కార్మికులకు నాణ్యతలేని బూట్లు గ్లౌజులు ఇస్తున్నారని విమర్శించారు.పనికిరాని మిషన్లను పక్కన పెట్టాలి.. కొత్త మిషనరీ తీసుకురావాలి..తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయించాలని కూనంనేని సాంబశివరావును డిమాండ్ చేశారు..ఎర్రజెండాలు కప్పుకొని కార్మికులకు వ్యతిరేకంగా సిపిఐ పనిచేస్తుందని హాట్ కామెంట్స్ చేశారు.గుర్తింపు సంఘంగా ఉండి ఏఐటీయూసీ మెడికల్ బోర్డు పెట్టకపోతే ఎందుకు పోరాటం చేయటం లేదని విమర్శించారు.అలియాస్ పేర్ల సమస్యను పరిష్కరించాలి.. కమిటీల పేర్లతో



కాలయాపన చేయొద్దని సూచించారు.అలియాస్, డిపెండెంట్ ఉద్యోగాలు, మెడికల్ బోర్డుపై హెచ్ ఎం ఎస్ టిఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ మార్గంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. సీఎం చేసే పని సీఎం చేయాలని జెన్కో నుంచి రావాల్సిన 30వేల కోట్లు, ట్రాన్స్కో నుంచి 20 వేల కోట్లు సింగరేణికి ఇప్పించాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంక్లర్కుల పనులు చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు.రాబోయే గుర్తింపు సంఘ ఎన్నికల్లో హెచ్ఎంఎస్ యూనియన్ కి అవకాశం ఇవ్వాలని మద్దతు ఇవ్వాలని కోరారు..

